## చిత్తానక్షత్ర జాతకుల గుణగణాలు

చిత్తా నక్షత్రానికి అధిపతి కుజుడు, రాక్షసగణం , జంతువు పులి, వృక్షం తాటి చెట్టు, రాశ్యధిపతులు బుధుడు శుక్రుడు, అధిదేవత త్వష్ట. బాల్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. దత్తు పోవుట లేక స్వజనులకు దురంగా పెరుగుటకు అవకాశం ఉంది. ఇతరుల ఆర్ధిక సాయంతో జీవితంలో ముఖ్యఘట్టాలు పూర్తి చేసుకుంటారు. తాను అనుభవించిన కష్టాలు జీవితంలో మరెవ్వరు అనుభవించ కూడదని అహర్నిశలు కష్టపడతారు. అర్ధరహితమైన క్రమశిక్షణ కారణంగా స్వజనులు దారి తప్పుతారు. ఎక్కువగా అభిమానించి ప్రాణప్రదంగా భావించిన వారు జీవితంలో దూరం ఔతారు. వాదనా పటిమ కారణంగా న్యాయస్థానాలలో, ప్రజాబాహుల్యంలో అనుకూల ఫలితాలు సాధించినా కుటుంబంలో అందుకు ప్రతికూల పరిస్తితులను ఎదుర్కొంటారు. సహచరులంతా ఒక్కటిగా ఈ నక్షత్ర జాతకులను దూరంగా ఉంచుతారు. పెద్దలు, ఉన్నత స్థానాలలో ఉన్న వారి నుండి ప్రతికూలమైన తీర్పులను ఎదుర్కుంటారు. విపరీతమైన కోపం, పోరుబెట్టడం, జరిగిపోయిన వాటిని పదే పదే గుర్తుకు తెచ్చుకోవడం వలన కావలసిన వారికి అందరికి దూరం ఔతారు. ప్రయోజనం లేని చర్చలు, కోపతాపాలు జీవితంలో చేదు అనుభవాలకు దారి తీస్తాయి. సంతానం ఉన్నత స్థితికి వస్తారు. విదేశీవ్యవహారాలు ఆలస్యంగా కలసి వస్తాయి. వస్తువలను బాగు చేయడం (రిపేరు వర్క్), సాహసకృత్యాలు, సాంకెతిక పరిజ్ఞానం, అగ్నికి సంబంధించిన వ్యాపారాలు కలసి వస్తాయి. అందరిలో ప్రత్యేకత సాధించాలన్న కోరిక వలన వివాదాస్పదమై అనుకూల ఫలితాలను ఇస్తుంది. జీవితంలో అన్నిటికీ సర్దుకు పోయే భార్య లభిస్తుంది. జీవిత మధ్య భాగంలో స్థిరాస్థులు కలిసి వస్తాయి. పాడి పంట వ్యవసాయం పట్ల ప్రత్యేక అభిరుచి ఉంటుంది.

| నక్షత్రములు | 1వ పాదం | 2వ పాదం | 3వ పాదం | 4వ పాదం |
|---|---|---|---|---|
| చిత్త | మగ-తండ్రికి | తండ్రికి | తండ్రికి | సామాన్యదోషం |

[14] **చిత్త** -సత్య భావమునందు ఆసక్తి గలవాడు.మనము గలవాడు,వ్యాపార సరళి గలవాడు .ఆనందముగా ఉండును .ధైర్యవతుండు ,శక్తివంతుడు ,ఎత్తిపొడుపు మాటలు గలవాడును ,రసాయన్ శాస్త్రములందు ప్రీతి ,సర్వజన ప్రియుడు, సహజ జ్ఞానము గలవాడు ,సుగంద ద్రవ్యములు ,పుష్పములు ,అలంకారము పై ఆసక్తి దుండును